## ఇసుక ర్యాంపుల నిర్వహణలో బినామీలను దరిచేరనీయవద్దు

- ఆర్థికంగా బలోపేతం అవ్వడానికే ఆదివాసి గిరిజన మహిళలకె ఇసుక ర్యాంపులు నిర్వహణ బాధ్యతలు
- గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జీఎం శంకర్రావు

5




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 14 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




# తలసేమియా తరిమికొడదాం...

### బాలలకు భవిష్యత్తునిద్దాం... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పిల్లలు బాగా చదువుకొంటూ, తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి, సమాజంలో పది మందికి సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్, వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన, మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని, పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా. డి. నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు జంక్ ఫుడ్, చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి మిగతా 2లో..



## చైనా పర్యటనలో తుమ్మల యుగంధర్



2

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

3

## కన్నుల పండువగా శ్రీకవిత, మోనిష్ వివాహ మహోత్సవము





5



## ఆందోళన వద్దు అండగా ఉంటాం...

- మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కుటుంబానికి కేటీఆర్, వద్దిరాజు భరోసా

2

# తలసేమియా తరిమికొడదాం..

(మొదటిపేజీ తరువాయి..)

సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని , తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ, 2009 లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని, ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధి ఎలా వస్తుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కళాశాలలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 7 వేల మందికి పైగా విద్యార్థులకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించామని అన్నారు. మా



కుటుంబంలో ఒక చిన్న పిల్లవాడిని తలసేమియా

వ్యాధితో కోల్పోయామని, ఇతరులకు ఆ బాధ కలగవద్దనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మరో స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసుకుంటూ 12 మంది పిల్లలకు బోన్ మారో ఆపరేషన్లు చేయించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. డా. నారాయణ మూర్తి మాట్లాడుతూ, సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. మాధవరావు, సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో కలిసి ఎంపీ వద్దిరాజు మీడియా సమావేశం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకుడు క్రిషాంక్ తదితరులు ఉన్నారు.

# ఆందోళన వద్దు అండగా ఉంటాం...

### మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కుటుంబానికి కేటీఆర్, వద్దిరాజు భరోసా

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు కొండంత అండగా ఉంటామని భరోసానిచ్చారు. నగరంలోని కేబీఆర్ పార్కులో బుధవారం ఉదయం వాకింగ్ చేస్తున్న నరేందర్ రెడ్డిని మఫ్టీలో పోలీసులు బలవంతంగా తమ వెంట తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఫిలిం నగర్ రోడ్డు నంబర్ 7లో ఉన్న నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన తల్లి రుక్కమ్మ, సతీమణి శృతి, కుటుంబ సభ్యులను



కలిశారు. నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడుతూ, పోలీసులు నరేందర్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి బలవంతంగా తీసుకెళ్లిన దృష్ట్యా భయపడొద్దని, ఆందోళన చెందవద్దని పార్టీ కొండంత అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. అటు తర్వాత నరేందర్ రెడ్డి నివాసం వద్ద గుమిగూడిన మీడియా ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు తదితరులు ఉన్నారు.

## పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌కు ఖండన

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్


**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



అమాయక గిరిజన బిడ్డల భూములు ఫార్మా కంపెనీల పేరుతో స్వంత అల్లుడి కోసం లూటికి తెగబడ్డ రెవంతరెడ్డి అక్రమాలకు వ్యతిరేకంగా గళమెత్తిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామిక చర్య అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ... ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫార్మా ఇండస్ట్రీ భూసేకరణ వెంటనే నిలిపివేసి అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ని, అమాయక రైతులని బేషరతుగా విడుదల చేయాలి. కొడంగల్ ప్రాంత గిరిజన బిడ్డలపై పోలీసులతో రేవంత్ సర్కార్ చేస్తున్న దమనకాండను మేధావులు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.

## చైనా పర్యటనలో తుమ్మల యుగంధర్




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ చైనా పర్యటనలో బాగంగా బుధవారం "చెంజాన్ సిటీ"లో ప్రపంచలో అత్యుత్తమ బ్యాటరీ ఉత్పత్తి కంపెనీల్లో ఒకటైన "పవర్ యాంప్" డ్రోన్ టెక్నాలజీ సంస్థను సందర్శించి వ్యవసాయ రంగంలో "డ్రోన్" ఉపయోగాల గురించి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించడంలో బాగంగా "డ్రోన్" టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు అభినయ్ రెడ్డి-శ్రేయారెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు. హన్మకొండకు చెందిన కంది జితేందర్ రెడ్డి-సరళాదేవిల ఏకైక కుమారుడు అభినయ్ రెడ్డి పెళ్లి జక్క రవీందర్ రెడ్డి-రమల జ్యేష్ఠ పుత్రిక శ్రేయారెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపాన ఉన్న జీఎంఆర్ అరేనా కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు కూసం శ్రీనివాస్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన వధూవరుల తల్లితండ్రులు జితేందర్ రెడ్డి-సరళాదేవి, రవీందర్ రెడ్డి-రమ, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వన దంపతులకు జడ్పీ మాజీ చైర్మన్ కమల్ రాజు ఆశీర్వాదం



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండలం నేరడ గ్రామంలో జరుగుతున్నటువంటి కంచం శివకృష్ణ వివాహానికి స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అనంతరం మధిర మండలం సిరిపురం గ్రామంలో జరుగుతున్నటువంటి మాజీ ఏఎంసీ డైరెక్టర్ గుర్రాల సైదిరెడ్డి గారి తమ్ముడు ఉద్దండు రెడ్డి గారి కుమార్తె వివానికి స్థానిక నాయకుతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# క్రీడా పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన మల్లు నందిని

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**
ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల స్థాయి పాఠశాల క్రీడలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కసతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు,మెమెంటోలు అందజేశారు వారితో పాటు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు తదితర నాయకులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, ధాన్య కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? అడిగి తెలుసుకున్నారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేసిన భాగం ఫౌండేషన్





**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**
ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులతో పాటు, నాణ్యమైన విద్య ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని భాగం ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 54 మంది విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ తరపున బుధవారం ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీఓ రురావత్ రమాదేవి, స్థానిక ఎస్ ఐ కే మధుబాబుల చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు క్రమ శిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. నిర్విరామంగా కొనసాగుతున్న భాగం సేవా ఫౌండేషన్ సేవలను అభినందించారు. అడిగినదే తడవుగా పాఠశాల చిన్నారులకు ప్లేట్స్ వితరణగా ఇచ్చిన ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ తిరుపతమ్మలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు రవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ వితరణ

- లయన్స్ క్లబ్ చేయూత



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ఓ నిరుపేద కుటుంబానికి ఖమ్మం లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించింది. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కుక్క నాగేంద్ర కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. నాగేంద్ర కూలి పనులు చేసుకుంటుండగా, భర్త వినోద్ ఆటో నడుపుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఆటో కిరాయిలు సరిగా దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు తమ కమిటీతో చర్చించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు 7500 రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నాగేంద్ర దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి గోవిందరావు, పిడిజిలు లయన్ డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ మురళీధర్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జున్, దుర్గాప్రసాద్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవ వధువుకు ఆశీస్సులు అందించిన ఎంపీ వద్దిరాజు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెళ్లి కూతురు శ్రీకవితకు పట్టు చీర బహుకరించి తన ఆశీస్సులు అందజేశారు. ఖమ్మంకు చెందిన ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషాకిరణ్ కుమార్-విజయలక్ష్మీల ఏకైక కూతురు శ్రీకవిత పెళ్లి ఎర్రా ఉమానాథ్-మాధురిల కుమారుడు మహనిష్ తో గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్టులోని అన్వయ కన్వెన్షన్ హాలులో బుధవారం రాత్రి జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పెళ్లి కూతురు శ్రీకవిత,ఆమె తల్లిదండ్రులు ఉషాకిరణ్ కుమార్-విజయలక్ష్మీలకు పట్టు వస్త్రాలు బహుకరించారు.

# నేటి తరానికి కాళోజీ పోరాటపటిమ స్ఫూర్తి:మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన కవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సేవలను స్మరించుకుంటూ బుధవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపారని, తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనిషి కాళోజీ అని, జీవితమంతా ప్రజా సంక్షేమానికే అంకితమయి, నిరంతరం తెలంగాణ సాధన కోసం తపించారన్నారు. ఆయన రచనల ద్వారా మనకు అందించిన సందేశం అనితర సాధ్యమని, ఆయన జీవితమంతా స్ఫూర్తి కలిగించేదన్నారు. కాళోజీ ప్రజల బాధలను అక్షరాల్లో ప్రతిబింబించి సామాజిక స్పృహకు నాంది పలికారని,



కాళోజీ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటితరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని నామ నాగేశ్వర రావు తెలిపారు. ఆయన రచనలు సామాన్య జనానికి ఆశ్రయంగా, ఉద్యమకారులకు ధైర్యంగా నిలిచాయన్నారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ దృక్పథం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి అని కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆచారాలు కాళోజీ గారి కలంలో వెలుగొందాయిని, ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన తపన అనిర్వచనీయమైంది. ఆయన కవిత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తూ, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కాళోజీదే అని నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. కాళోజీ గారి రచనలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన సత్యం, ధైర్యం, సమానత్వం పట్ల ప్రేమ ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారని, వరంగల్‌లో కాళోజీ కళాకేంద్రాన్ని నిర్మించినట్లు ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి మల్లు నందిని సమక్షంలో చేరికలు





**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈ సందర్భంగా బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ, వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారికి ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ... మధిర అంటే భట్టి విక్రమార్క అని మధిర నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికి ఒక మోడల్ గా తీర్చి దిద్దుతున్నారని భట్టి చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని వారికి అండగా ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, వంట గ్యాస్ 500 రూపాయలకు అందిస్తున్నారు రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా సంక్షేమ పథకాలతో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 15న మాలల ఆత్మీయ సమ్మేళనము

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈనెల 15న శుక్రవారం ఖమ్మంలో మాల ప్రభుత్వ, ప్రైవేటు, రిటైర్డ్ ఉద్యోగుల, మాల ఉపకులాల, ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలో మమతా రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ / ఒయాసి స్ కన్వెన్షన్ ఏ సి హాలులో జరుగుతుందని ఖమ్మం టీం తెలంగాణ మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి అయిన పల్లా రాజశేఖర్ లాయర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాలు తెలియజేశారు. కావున ఖమ్మం జిల్లాలో గల మాలలు ఉద్యోగులు ప్రైవేటు రిటైర్డ్ ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉప కులాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చినారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు గడ్డం. వివేక్ వెంకటస్వామి గారు, వర్ధన్నపేట పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు, మేడిపల్లి సత్యం గారు చొప్పదండి ఎమ్మెల్యే. మట్టా రాగమయి గారు సత్తుపల్లి ఎమ్మెల్యే , టీం రాష్ట్ర చైర్మన్ దామల్ల సర్వయ్య, కార్యదర్శి మేకల రవీందర్, సమత సైనిక దళ్ దక్షిణ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లీ గారు, ప్రముఖ



గాయకులు రేజర్ల రాజేష్ గారు, తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర నాయకులు మామిడి నారాయణ, మందాల భాస్కర్, రాష్ట్ర భీమ్ వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లేపల్లి లక్ష్మయ్య గారు, సెంటర్ ఫర్ దళితు స్టడీస్ చైర్ పర్సన్, ముఖ్య అతిధులు హాజరవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మాల లాయర్ రెంటాల ఆనంద్ , మర్రి ప్రకాష్ పిడతల రామ్మూర్తి . అనిల్ గారు, అనపర్తి సంజీవరావు, చరణ్, టీం బాధ్యులు జంగం లక్ష్మణరావు , ముత్తమాల. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిధులు గోల్ మాల్ పై దుమ్ముగూడెం తహసిల్దార్ సిఐలకు ఫిర్యాదు




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 13:** దుమ్ముగూడెం గ్రామంలో గల శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి చెందిన నిధులను బంగారు వెండి ఆభరణాలను ప్రస్తుత కమిటీ చైర్మన్ కార్యదర్శులు అయిన చుక్క గణేష్ రెడ్డి బైరెడ్డి సతీష్ లపై చర్య తీసుకోవాలని దుమ్ముగూడెం గ్రామస్తులు బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్ కుమార్ కి సీఐ అశోక్ కి ఫిర్యాదు చేశారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీకి చైర్మన్ కార్యదర్శులుగా గా వ్యవహరిస్తున్న చుక్క గణేష్ రెడ్డి బైరెడ్డి సతీష్ లు అమ్మవారికి జాతర నిర్వహించిన సమయంలో వచ్చిన సుమారు 50 లక్షల రూపాయల విరాళాలను కాజేశారని జాతర నిర్వహించిన మూడు నెలలలో గ్రామసభ నిర్వహించి గ్రామస్తులకు ఖర్చుల వివరాలు తెలపవలసి ఉన్నప్పటికీ ఖర్చుల వివరాలు తెలపకుండా మొఖం చాటేస్తున్నారని దీంతోపాటు అమ్మవారికి భక్తుల నుండి విరాళాలుగా అందించిన, అమ్మవారి ఆలయంలో గతంలో ఉన్న బంగారు వెండి ఆభరణాలు కూడా కనిపించడం లేదని దీనిపై తగు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు ముందుగా ఫిర్యాదుని దుమ్ముగూడెం సీఐ అశోక్ కి అందజేయగా దేవాలయానికి సంబంధించిన అంశం అవడంతో ముందుగా తాసిల్దార్ కి ఫిర్యాదు చేయమని సిఐ తెలపడంతో దుమ్ముగూడెం తాసిల్దార్ కి ఫిర్యాదు చేయగా ఆయన అనుమతితో దుమ్ముగూడెం సిఐ ఫిర్యాదును స్వీకరించారు. దీనిపై పూర్తి విచారణ జరపనున్నట్టు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీకవిత, మోనిష్ వివాహ మహోత్సవము











**ఖమ్మం బ్యూరో, నవంబర్ 13**

ఖమ్మంలోని శ్రీ కవిత విద్యాసంస్థల అధినేత పారుపల్లి ఉషా కిరణ్ కుమార్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీకవిత వివాహోము 7 – హైద్రాబాద్లోని అన్వయ కన్వెన్షన్ హాల్లో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా వేదపండితుల ఆశీర్వవచనాల నడుమ మంత్రులు, –మాజీ మంత్రులు, శాసనసభ్యులు, ఎంపీలు, మాజీ ఎంపీలు తదితర ముఖ్యనేతల సినీ ప్రముఖుల ఆశీర్వవచనాల నడుమ కన్నుల పండువగా జరిగింది. శ్రీ కవిత, మోనిష్ నవదంపతుల కళ్యాణానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, టిఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ దగ్గుపాటి వెంకటేశ్వరరావు, నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, సినీ హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం, మాజీ మంత్రులు –జగదీష్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, శ్రీనివాస్గౌడ్, సిపిఐ జాతీయ నాయకులు బాగవం హేమంతరావు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ(ఎం) నాయకులు బండి రమేష్, బండి పద్మ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసుదన్రావు, బిఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఆకుతోట ఆదినారాయణ, పివి శ్రీనివాస్, మల్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీవో జిల్లా అధ్యక్షులు సంగెం వెంకట పుల్లయ్యకు సన్మానం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 13:**దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ టిజిఓ జిల్లా అధ్యక్షులు శ్రీ.సంగెం. వెంకట పుల్లయ్య ని కళాశాల అధ్యాపక బృందం సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితంలో మొదటి వ్యక్తులు అయిన తల్లిదండ్రులు. అధ్యాపకుల మాటకి విలువనిచ్చిన వారు జీవితంలో తప్పక విజయం సాధిస్తారని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆయన అభిలాసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, మరియు టీజీవో జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీ.వేముల కామేశ్వర రావు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.సి.హెచ్.కృష్ణవేణి కళాశాల అధ్యాపక ,అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల నిర్వహణలో బినామీలను దరిచేరనీయవద్దు

- **ఆర్థికంగా బలోపేతం అవ్వడానికే ఆదివాసి గిరిజన మహిళలకే ఇసుక ర్యాంపులు నిర్వహణ బాధ్యతలు**
- **గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జిఎం శంకర్రావు**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 13 :** ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొంది ంచుకొని తమ గ్రామాలలో కుటుంబాలకు ఉపాది అవకాసాలు పొందడానికి గిరిజనులకే ఇసుక ర్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జనరల్ మేనేజర్ కుంజా శంకర్రావు అన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సూచనతో బుధవారం దుమ్ముగూడెం మండలంలోని నందుల చెలక, చర్ల మండలంలోని పెద్దపల్లి ఇసుక ర్యాంపులను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మైనింగ్ అధికారులుతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను నిర్వహణ కమిటీ మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.